

# మీనాక్షి మొగుడు

## కె.కె.రఘునందన

"రావేయ్ !రా ! అమ్మాయ్ మీనాక్షీ ! నీ మొగు డొచ్చాడు !" అంటూ శ్రీవతయ్య అల్లుడి చేతిలోంచి సూట్‌కేస్ అందుకున్నాడు.

మీనాక్షి అప్పటి కింకా గుర్రు తీస్తోంది.

అత్తగారు వరహాలమ్మ రాకెట్‌లాగ వచ్చి అల్లుడిని వలుకరించి కూతుర్ని లేవటానికి వెళ్లింది.

భర్త వచ్చాడని తెలియగానే పొంగువారే ఉత్సాహంతో హాలులోకి వచ్చి భర్తను కౌగిలించుకున్నంత వని చేసింది మీనాక్షి.

ఈలోగా వరహాలమ్మ కాఫీ కలపాలని లోపలికి నడిచింది.

శ్రీవతయ్య లోనికి వెళ్లి - "ఏమోయ్ ! అల్లుళ్లూ ! మీనాక్షి మొగు డొచ్చాడోయ్... లేవండి లేవండి..." అని తత్తరబిత్తర చేశాడు.

వాళ్లు లేచి నోట్లో బ్రష్షులు పెట్టుకొనే తోడల్లుడిని వలకరించారు.

"మీనాక్షి మొగుడికి బట్టలు తీయాలి కదా ! అలా ఓ సారి షావు కెళ్లిరండి." అత్తగారు అంటూంది, లోవల భర్తతో.

భర్తను చూస్తూనే మీనాక్షి - "ఏంత చిక్కిపోయారండీ ! ఒంటరిగా ఎట్లా గడిపారో ఏమో !" అంటూ వాపోయింది.

పాలవాడు సరిగ్గా పాలు పోసేవాడు కాదని, చాకలివాడు అల్లరిపెట్టేవాడని, హోటల్ మెతుకులు వడక రెండు రోజులు జ్వరం కాసిందని, వక్కింటి సుబ్బుల్ని మొగుడు వదలివెళ్లిపోయాడని ఇలా నానా కబుర్లు చెప్పాడు వెంకటసత్యం.

అలా మాట్లాడుకుంటూనే హాలులోకి తీసుకెళ్లింది మీనాక్షి.

అంతా సోఫాల్లో కూర్చున్నారు.

శ్రీవతయ్య పెద్దకూతురు రాగిణి భర్త శ్రీమన్నారాయణ, తరువాత కూతురు రూపవాణి - భర్త సోమయాజులు - వారం క్రితమే సెలవు పెట్టుకుని మూడు పూటలా మెక్కుతూ పోచికోలు కబుర్లు, చెత్త పుస్తకాలతో కాలక్షేవం చేస్తున్నారు.

"మీనాక్షి మొగు డొచ్చాడండీ ! మనం ఈ నెల నుండీ వేస్తున్న చీటీలో కలుస్తారేమో కనుక్కోండి !" అంది రూపవాణి భర్తను గోకుతూ.

"అవునుస్మీ ఒక మెంబర్ తక్కువ అనుకుంటూంటే మీనాక్షి మొగుడిని బాగా గుర్తు చేశావ్ ! ఏమోయ్, నువ్వు కూడా చేరతావా ! మనందరం నెల జీతం రాగానే ఒకరి పేరున డబ్బు మనియార్డర్ చేద్దాం ! ఎవరికి ఏ నెల వస్తుందో ఇవాళే లాట్రీ తీద్దాం !" అని వథకం వివరించాడు సోమయాజులు.

ఆ అవకతవక వ్రణాళిక ఇష్టం లేకపోయినా మీనాక్షి ముడుకుపోటుకి గంగి రెద్దులా బుర్రూవక తప్పలేదు.

"అబ్బ మీనాక్షి మొగు డొప్పుకున్నాడోయ్ !" రాగిణి అరుపుతో అందరూ ఉలిక్కివడ్డారు.

చీటీ విషయం తేల్చుకున్నాక అంతా కలిసి ఈ రెండు రోజుల వండుగ ఎట్లా జరపాల్సిందీ చర్చించుకున్నారు.

ఆ ఇంట్లో మీనాక్షికి వ్రతివత్తి బాగా ఉంది. అందరికంటే మీనాక్షి వట్ల శ్రీవతయ్య చూపిన అప్యాయతానురాగాలే దానికి కారణం.

ఇంటెడు వనీ ఆమె ఒక్కర్తీ చేస్తుందని - దస్తూరీ ముత్యాల కోవని తెలుసుకొని - ఆ రెంటికీ వెంకటసత్యం ఇష్టవడ్డాడంటే అతిశయోక్తి కాదేమో !

అటువంటి వెంకటసత్యం పెళ్లయినాక తొలి వండుగకి, అదీ దీపావళికి వెళ్లటం అదే ! అందువలన ఆ ఇంటి వాతావరణం కొత్త కొత్తగా ఉంది.

తోడల్లుళ్ల అతివాగుడు - వదినగార్ల పెత్తనాలు - ఇవన్నీ అతని ఇష్టానిష్టాలతో వ్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి.

"ఏమిటోయ్ ఆలోచిస్తున్నావ్ !" అని శ్రీవతయ్య పిలిచేదాకా ఆ ఇంట్లోనే ఉన్నా ఈ

లోకంలో లేదు వెంకటసత్యం.

"బాబూ శ్రీవతయ్యా గారూ!" పాలవాడు కాబోలు గిన్నెలో పాలుకొలచి తర్జనితో తన వైపు చూపిస్తూ అడుగుతుంటే అటు తిరిగాడు వెంకటసత్యం.

"అతనా? అదేన్రా! ఒరే! నీ తోటలంట తిరిగేది కదరా మా పిల్ల... అదేన్రా మీనాక్షమ్మ... దాని మొగుడు..." అని చెప్పి పరిచయం చేశాడు శ్రీవతయ్య.

దండాలు పెట్టి పాలవాడు - "బాబయ్యా! మా మీనాక్షమ్మ మొగుడా తమరు! నల్లగుండాలయ్యా!" అని వెళ్లిపోయాడు.

శ్రీవతయ్య ఏదో పనిబడి వీధిలోనికి వెళ్లాడు. ఆ క్షణంలోనే వెంకటసత్యానికి ఎడతెగని కోపం - దిగులు, అసహ్యం ఒక్కసారి అతని పాదం నుండి నెత్తికి ఎగబ్రాకాయి.

తను వచ్చిన లగాయతు కనిపెడుతున్నాడు. అంతా తనని పేరులేని అనామకుడిలా చూస్తున్నారు. తోడల్లుళ్లు - మామగారు, అత్తగారు... ఇలా ఒక రేమిటి? అంతా తనని 'మీనాక్షి మొగుడు'గా ముద్ర వేసి పిలుస్తున్నారు.

'ఛ... తన కో ప్రాముఖ్యం లేదా?! తన తల్లిదండ్రులు ఎంతో అట్టహాసంగా నామకరణ మహోత్సవం జరిపి, తన పేరు వీరవెంకటసత్య నాగేశ్వరరావుగా ధ్రువీకరించారు. యూనివర్సిటీ వారు కూడా డిగ్రీ కాగితంలో సర్టిఫై చేసి పారేశారు.

'పోనీ పూర్తి పేరు అక్కర్లేదు!

"కనీసం సత్యం అనో... లేక వెంకటం అనో... ఏదో ఒకటి! ఈ జీవాని కో పేరు పెట్టి పిలిస్తే ఎంత బాగుణ్ణు!

'వెధవది - తన పెళ్లాం ప్రతిపత్తి, ఆమె ఆసరాతో తను బ్రతుకు వెళ్లమారుస్తున్నట్లుగా, తనూ ఎందుకూ కొరగాని వాడిగా అయిపోతున్నట్లు "మీనాక్షి మొగుడు" అంటున్నా రంతా.'

ఇంతా - అంతా కసికాదు వెంకటసత్యానికి.

అయితే అతని కసిని రాజేస్తున్నట్లుగా వచ్చాడు - పినమామ గారు కోటేశ్వరయ్య... రాత్రి కాబోలు దిగాడు.

తెల్లారితే దీపావళి అనగా ఇంట్లో ఎవడో కొత్త జీవం దిగినట్లు ఛాయలు కనిపిస్తే ఎవరని అడిగాడు వెంకటసత్యం.

"అదేమిటయ్యా! నే నయ్యా... పెళ్లి అయినాక మనం కలవలేదు కదూ! అయ్యో రాత. నువ్వు 'మీనాక్షి మొగుడి'వేనా! చూడ్రా శ్రీవతీ! మీనాక్షి మొగుడికి నేను జ్ఞాపకం లేనుట..." అంటూ తనని మరచిపోవటం యాదృచ్ఛికంగా జరిగినా తనేదో బ్రహ్మహత్యా పాతకం చేసినట్లుగా అభియోగం మోపాడు కోటేశ్వరయ్య.

ఆ క్షణం కూడా 'మీనాక్షి మొగుడు' అని పిలవటంతో చికా కెత్తిపోయింది వెంకటసత్యానికి.

ప్రొద్దుట లేస్తూనే అత్తగారు వరహాలమ్మ తన కోసం గదులన్నీ గాలిస్తూ "మీనాక్షి మొగు డేడండీ.. మీనాక్షి మొగు డేడి? అల్లుళ్లు శ్రీమన్నారాయణ, సోమయాజులకీ తలంటాను. మీనాక్షి మొగుడి కింకా తలంటాలి" అని రాకానంత గొంతుకతో చెబుతూంది.

దిమ్మెత్తిపోయింది వెంకటసత్యానికి.

'అల్లుళ్లు ఇద్దరి పేర్లూ సరిగ్గా అక్షరాలన్నీ ఒత్తి పలికి మరీ ఉచ్చరిస్తూంటే - తన పేరు వచ్చేసరికి నాలుక తెగిపోయిందా!

'అత్తగారికిదేం పోయేకాలం!!'

గుండెల్లో గునపాలు గుచ్చుకున్నట్లు అయిపోతోందేగాని - పెద్ద వాళ్లని ఏమనగలడు?

అందరి ఎదుట పళ్ల పొడి ఎడ్వర్టైజ్‌మెంట్ వారి మోడల్‌లో నిలబడి నవ్వుతున్నాడు తను.

ఆ రోజే దీపావళి.

ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తున్నాడు వెంకటసత్యం.

"మీనాక్షి మొగుడూ! మీనాక్షి మొగుడూ... ఎక్క డున్నావయ్యా! ఓహో ఇక్కడా! అన్నట్లు నిన్ను శ్రీమన్నారాయణ, సోమయాజులూ పిలుస్తున్నారు. మేడ మీద గదిలో ఉన్నారు" అని శ్రీవతయ్య పిలిచి తన మానాన తాను వెళ్లిపోయాడు.

చిర్రెత్తిపోయింది అతనికి. అయినా వెళ్లాడు.

"అమ్మయ్య ఇప్పటికి దొరికాడు మీనాక్షి మొగుడు... రావయ్యా! నువ్వేమో... కథలూ.. కవితలూ గట్రా గీకుతుంటావని తెలిసింది." అన్నాడు శ్రీమన్నారాయణ.

"ఏదో లెండి" అనేశాడు వెంకటసత్యం. అసలే మంటగా ఉంది. పేరు పెట్టి పిలవనందుకు.

"అఁ! 'ఏదో' అని మూతి తిప్పిన వారే ఘనాపాటీ లనిపించుకుంటారు. ఏదీ నీ కవితాగానం" అని ఒత్తిడి చేశాడు సోమయాజులు.

కాదనేశాడు.

కాని ఎవరూ వదల్లేదు.

దానికి తోడుగా - "అదేమిటండీ! మొన్ననేగా వినాయక చవితి మీద కవితలు రాసింది. అప్పుడే మతిమరుపా!" అని సాగదీసింది మీనాక్షి.

తప్పనిసరి పరిస్థితుల్లో నాలుగు, అయిదు కవితలు వారికి వినిపించాడు.

"అబ్బోసి ఎంత బాగున్నాయో మీనాక్షి మొగుడి కవితలు రాగిణీ!" అని శ్రీమన్నారాయణ ఉబ్బిపోయాడు.

నెత్తిన ఒక మొత్తు మొత్తా లనిపించింది వెంకటసత్యానికి.

అసహనం కనిపించకుండా బయటకు నడిచాడు.

అశాంతిగా ఉందని బట్టలు మార్చుకుని వీధిలోకి వెళ్లాడు. ఎప్పుడైనా మనస్సులో హాయి లేకపోతే దేముని గుడి కెళ్లటం వెంకటసత్యానికి అలవాటు.

దాసన్నపేటలో ఆంజనేయస్వామి గుడికి నడిచాడు.

దక్షిణవు గట్టు నుండి బాగా దగ్గర -

కొబ్బరికాయ కొందామని కొట్టు వైపు వెళ్లాడు.

ఎవరో చప్పట్లు చరిచినట్లయితే అటు దృష్టి సారించాడు.

మరో కొట్టువాడు! ఎందుకో నని నడిచాడు.

"అన్నట్లు తమరు మీనాక్షమ్మ మొగుడేనా! ఇందండి పట్టు కెళ్లండి మీనాక్షమ్మ పది ప్యాసయినప్పుడు నా దగ్గరే వంద కొబ్బరికాయలు కొని దేముడికి కొట్టిందండీ... పెళ్లి కుదిరినప్పుడు



## జయప్రద అదృష్టం

"దేవుడే దిగివస్తే" చిత్రం దర్శకరత్న దాసరి నారాయణరావు, జయప్రదను హీరోయిన్‌గా నిర్ణయించారు. వాహినీ స్టూడియో పదకొండవ ఫ్లోర్‌లో షూటింగ్ జరుగుతూంది. పదవ ఫ్లోర్‌లో చక్రపాణి గారి 'శ్రీ రాజ రాజేశ్వరి విలాస్ కాఫీ క్లబ్' చిత్రం షూటింగ్ ఆ రోజే ఓపెనింగ్. అందులో హీరో కృష్ణగారు. అందులో హీరోయిన్ మంజుల. అయితే మంజుల ఎక్కడో ఔట్‌డోర్‌లో ఎంజిఆర్ గారి చిత్రం షూటింగ్‌లో ఉండిపోవడంతో, ఈ ప్రారంభోత్సవానికి రాలేకపోయింది.

బాపుగారు డైరెక్టర్. మంజుల రాకపోవడంతో తోక తొక్కిన త్రాచులా కస్సు బుస్సు మంటూ చక్రపాణి గారు పక్కనే ఉన్న పాలగుమ్మి పద్మరాజుతో "ఏమయ్యా! ముక్కు మొఖం ఉంటే చాలు, ఎవర్తె అయినా సరే తీసుకొచ్చి హీరోయిన్‌గా వేసెయ్" అన్నారు.

అప్పుడే వాళ్ల ముందు నుంచి తన ఫ్లోర్‌కి వెళుతున్న జయప్రదను చక్రపాణి గారు చూశారు. "ఈ పిల్ల ముక్కూ మొఖం బాగున్నట్టుందే" అన్నారు. "ఎవ రీ అమ్మాయి" అని అక్కడే ఉన్న దాసరిగార్ని అడిగారు. ఆయన చెప్పారు. అప్పుడు ఆయన జయప్రదను పిలిపించి "ఈ అమ్మాయిని హీరోయిన్‌గా వేసేద్దాం" అన్నారు. "వేసెయ్యడానికి ఆ అమ్మాయి కాల్‌షీట్స్ ఉండాలి కదా" అన్నారు పద్మరాజుగారు. చక్రపాణిగారు నారాయణరావు గారిని సంప్రదించారు. నారాయణరావు గారు "నా డేట్స్ ఎడ్జెస్ట్ చేస్తాను" అన్నారు. ఈ విధంగా దాసరి వల్ల జయప్రద 'విజయా'వారి పెద్ద సంస్థలో అవకాశం సంపాదించి అంచెలంచెలుగా తారాపథానికి దూసుకుపోయింది.

సేకరణ: నానాజీ [పెనుగొండ]

కూడా ఇక్కడే కొందండీ!" అని చెప్పినవ్వాడు కొట్టువాడు.

ఆ కొబ్బరికాయలన్నీ వాడి నెత్తిన కొట్టా లనిపించింది వెంకటసత్యానికి.

అక్కడి నుంచి గుడివైపు కదిలాడు.

పూజారి నవ్వుతూ కొబ్బరికాయను తీసుకొని కొట్టాడు.

తీర్థం ఇచ్చి శఠగోపం నెత్తిన పెట్టి - "బాబూ! నువ్వు మీనాక్షి మొగుడివి కదూ!" అని ప్రశ్నించాడు.

చాలా శాంతంగానే అడిగా డా మాట.

ఆ క్షణంలో శఠగోపంలో తన బుర్ర ఇరుక్కుపోయినట్లుగా ఇబ్బంది పడ్డాడు వెంకటసత్యం.

జవాబు చెబితేగాని శఠగోపం లేపేట్టులేడని 'అవున'ని బదు లిచ్చాడు వెంకటసత్యం.

"అయితే బాబూ! ఇంద ఈ చెక్క కూడా పట్టుకెళ్లి మీనాక్షి కియ్యి" అని రెండు చెక్కలూ కూడా చేతి కిచ్చాడు పూజారి.

అతని గుండెల్లో దివిటీ పెట్టి వెదికినా శాంతి కనిపించటం లేదు. గుమ్మి దాకా వెళ్లిచతికిలపడ్డాడు.

ఒంటి మీద మంచు జల్లుతున్నట్లు అతి చల్లని గాలి.

ఇరు వీథుల వారు వెలక్కాయలు విసురుకుంటున్నారు.

అయితే కొంతవరకూ నజావుగా సాగిన పోటీ ఒకరిపై ఒకరికి ద్వేషం పెరిగి వెలక్కాయలకు బదులు రాళ్లు విసురుకోవటం దాకా వచ్చింది.

జనం కేకలు.... ఈలలు....

### కోర్టులో 'రాఘవ' డ్రామా!

ఒక రోజున బళ్లారి రాఘవ హత్యానేరంలో నిందితుడైన ఒక వ్యక్తి తరఫున వాదిస్తున్నారు. రాఘవకు తన క్లయింట్ నేరస్థుడు కాడని, నిర్దోషి అని గట్టిగా నమ్మకం ఏర్పడింది. నిర్జన ప్రదేశంలో జరిగిన ఒక హత్యలో పదిమంది నిందితులలో ప్రథమ ముద్దాయిగా బళ్లారి రాఘవ క్లయింట్ ఇరుక్కుపోయి ఉన్నాడు.

ఇక బళ్లారి రాఘవ కేసు పూర్వాపరాలు వివరిస్తూ తన వాదనను కొనసాగించాడు. "పదిమంది వ్యక్తులున్న ఈ కేసులో నా క్లయింటే అసలు ముద్దాయి అనడం అర్థమేమిటి? ఆధార మేమిటి? పైగా హత్యాస్థలం నిర్జన ప్రదేశం!" అంటూ ఉద్రేకంగా అరుస్తూ ఒక్కసారిగా కుప్పకూలి స్పృహ కోల్పోయారు.

"అయ్యో! అయ్యో! రాఘవగారూ! రాఘవగారూ!" అంటూ తక్కిన న్యాయవాదులు ఆయన దగ్గరకు గుంపులు గుంపులుగా పరుగెత్తికెళ్లి సపర్యలు చేశారు. కాసేపటికి రాఘవ లేచి, "ఈ న్యాయమూర్తిగా రెదుట నాకు సపర్యలు చేయటానికి వచ్చిన న్యాయవాది ఎవరో చెప్పండి!" అన్నారు రాఘవ.

ఎవరూ చెప్పలేకపోగా, "ఇంతమంది చూసినది చెప్పలేకపోగా, నిర్జన ప్రదేశంలో జరిగిన హత్యలో నా కక్షదారుడే నేరస్థుడని ఎలా నిర్ణయిస్తారు" అన్నాడు.

కేసు కొట్టివేయబడింది.

సేకరణ : పట్నం శేషంశెట్టి [నంద్యాల]

వీథిలో జనాలకి రాళ్లు తగులుతుండటంతో పెడబొబ్బలు... శాపనార్థాలు... వెంకటసత్యానికి గుండెల్లో గాభరా పెరిగింది.

కాలికి బుద్ధి చెప్పాడు.

ఎవరో వెనక నుండి చొక్కా పట్టుకు ఆపారు.

"ఎవడ్రా నువ్వు? రాళ్లు రువ్వుతున్నావు, నీ దే వీధి? ఎవరి తాలూకా?" అని ప్రశ్నల వర్షం కురిపించాడు ఆ అసామీ.

బుగ్గ మీసాల వాడిని చూస్తూనే వెంకటసత్యం ఝడిసిపోయి శ్రీపతయ్య తన మామగారని చెప్పాడు.

"శ్రీపతయ్యా! వా డెవడు?" కసిరాడు వాడు.

ఇంటి నంబరు చెప్పాడు.

"ఆ ఇల్లంటే గూండా సాంబ డుండే ఇల్లేనా? వాడి తాలూకా మనిషివైతే... ఈ అయ్య కోనేట్లో గిరాటేస్తా!?" అని కాలరు పట్టుకు గుంజాడు.

"అది కాదన్సర్!" ప్రాధేయంగా వెంకటసత్యం.

"మరెవడి మనిషివయ్యా చెప్పు!" ఖండితంగా అడిగాడు బుర్ర మీసాల వాడు.

"నేను... నే నండీ. నా పేరు వెంకటసత్యం. నే నీ ఊరికి కొత్త సర్దాగా పోటీ చూద్దామని వచ్చాను." బ్రతిమాలాడాడు.

అయినప్పటికీ ఫిల్టు గుంజాతూనే ఉన్నాడు.

వెంకటసత్యం ఏదో గుర్తొచ్చిన వాడిలా - "నేను... నేను... మీనాక్షి మొగుడి నండీ..." అన్నాడు.

అంతే! బుర్ర మీసాల వాడు చొక్కా వదిలి నమస్కరిస్తూ - "అలా చెప్పరేం సార్! ఇంకా ఎవరో అనుకున్నా. దానన్నపేట మీనాక్షమ్మ మొగుడా? అలా దక్షిణ గట్టు నుండి ఇంటికి వెళ్లండి లేకపోతే ప్రమాదం" అని ఎవర్నో పట్టుకోవాలని పరిగెత్తాడు వాడు.

కాలి సత్తువ కొద్దీ పరుగు లంకించుకున్నాడు వెంకటసత్యం... సారీ... మీనాక్షి మొగుడు! ●

